జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 29 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వైరా ఎమ్మెల్యే

- అభివృద్ధి, సంక్షేమ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం.



**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, పేదల సంక్షేమ మార్గంలో నడుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలాతో రాందాస్ నాయక్ అన్నారు. ఆది వారం సింగరేణి మండలంలో వివిధ అభి వృద్ధి పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల స్వంతింటి కల ఇంది రమ్మ ఇంటితో సాకారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హాయాంలో 10 ఏండ్లు ఎదురు చూచిన

మిగతా 2 లో...




# గ్రూప్ వన్ ఉద్యోగాల భర్తీ చారిత్రాత్మకం

- పేదలకు జరిగే మేలును ప్రతి పక్షాలు అడ్డుకోవద్దు
- ప్రతిరోజు మధిర నియోజక వర్గం పనులు రివ్యూ చేసే పడుకుంటాను

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక బోనకల్లు మండలం నారాయణపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తక్కువ కాలంలో వందల మందికి గ్రూప్ వన్ ఉద్యోగాలు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని డిప్యూటీ సీఎం అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన వారు ఒక్కసారి కూడా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు, గత ప్రభుత్వ పెద్దలు గ్రూప్ వన్ నియామకాలపై తప్పుగా మాట్లాడి కోర్టు దాకా తీసుకువెళ్లారని అన్నారు. పారిశుద్ధ కార్మికులు, పంచర్లు వేసుకునే వారి బిడ్డలు, పేద రైతులు, రోజువారి కూలీల బిడ్డలు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే వారి కష్టాన్ని అవహేళన చేసే విధంగా కొద్దిమంది మాట్లాడటం బాధాకరంగా ఉంది అన్నారు.చేసిన పనులు చెప్పుకునే సాంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేదు పనులు చేసుకుంటూ ముందుకు పోవడమే తెలుసు కానీ కొన్ని ప్రభుత్వాలు ఏమి చేయకుండానే ప్రచారాలతోనే బతికేస్తాయి అన్నారు. ఏమి చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమలు కల్పించి ప్రజలను ఆ భ్రమల్లో ఉంచి అన్నీ పూర్తి చేశామని ప్రచారం చేసుకుంటారని వివరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇస్తుంటే ఒంటరి చిన్న గది ఎవరికి సరిపోతుంది, అల్లుడు వస్తే ఎట్లా మేం అధికారంలోకి వస్తేడబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దమనిషి చెప్పడంతో ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు శాసనసభలో

మిగతా 2 లో...



### తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించిన కొడుకు...

# లక్ష్యసాధనలో విజయం

- తండ్రి ఆటోవాలా... కొడుకు ఎంపీడీవో.
- సివిల్స్ సాధించడమే నా లక్ష్యం కంచెపోగు వంశీ కృష్ణ

**కల్లూరు, సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి:** కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు. విద్యకు పేదరికం అడ్డు కాదని కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించిన తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపీడీవో పోస్ట్ సాధించారు. మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన

మిగతా 2 లో...



### జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో

# బతుకమ్మ పండుగ సంబరాలు

- ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీ వరెడ్డి భవన్ నందు బతుకమ్మ సంబ రాలు నిర్వహించిన జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

మిగతా 5 లో...

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వైరా ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి...)

అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని పేదలను గుర్తించి వారికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటమే కాక బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఆకాలవర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయించి వారికి పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం నాసిరకమైన బతుకమ్మ చీరలను పంపిణి చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అడపడుచులు అనందించేలా నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. ప్రజాశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టిస్తుందని దానిని అధికమించటానికి రాష్ట్రం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతుందన్నారు.

### ››› అభివృద్ది పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

సింగరేణి మండలంలో బీటీ రోడ్ల పనులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. భాగ్యనగర్ తండా నుండి పోలంపల్లి వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, భజ్యాతండా ` నుండి గిద్దవారిగూడెం వరకు రూ.170 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పనులు నాణ్యత లోపాలు లేకుండా గ్రామస్తులు పర్యవేక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, బానోత్ రాంమూర్తి, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతి రావు, మేదరి వీరప్రతాఫ్, దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్, అడప పుల్లారావు, కడియాల సుధాకర్, ఆలోత్ ఈశ్వరీ నందరాజ్, బానోత్ రూప్ల, అజ్మీర ఈర్యా, కిలారి అప్పారావు, దారావత్ హేమలత బాలాజీ, అజ్మీర హేమ్లానాయక్, హట్కర్, రాంబాబు పాల్గొన్నారు.

## కాచవరం నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు దోమందుల సామ్యూల్



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** శరన్నవరాత్రి మహోత్సవాలలో ఏడో రోజు కనకదుర్గమ్మ శ్రీ మహాచండీ దేవిగా దర్శనమిచ్చారు మండల పరిధిలోని కాచవరం గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఆదివారం మహా చండీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దోమందుల సామ్యూల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో.అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమ కమిటీ సభ్యులు, దేవరాల గోపాలరావు బాబు సాయి లక్ష్మణరావు బ్రహ్మజీ నాగు కృష్ణ చిన్నారి మొండితోక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల సందర్బంగా మహా అన్నదానం

- ప్రారంభించిన కారేపల్లి ఎస్సై. సాయిన్ని నవిత



**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గల శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల భాగంగా ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అన్నపూర్ణాదేవి అలంకరణలతో అమ్మవారిని అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కారేపల్లి ఎస్సై .సాయిన్ని నవిత ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదానం ను ఎస్సై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు తోకల లింగయ్య– సుభద్ర దంపతులు, దేవాలయ శాశ్వత కమిటీ అధ్యక్షులు యర్ర నరసింహారావు, కమిటీ సభ్యులు యర్ర ప్రవీణ్, చౌడవరపు రమేష్, ఓరుగంటి రాజు, సుందర్ మనీయార్, గుడెల్లి శ్రీనివాసరావు, వైభవ్ మనియర్, వందన, ఆమంచ బుచ్చిబాబు, సునంద, బాలాజీ, ఉషా, కుసుమకుమారి, లావణ్య, కవిత, మాధవి, లత తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ఉద్యోగాల భర్తీ చారిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి...)

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి అడిగితే కట్టకుండానే, పంచకుండానే 90 శాతం ఇల్లు పంపిణీ చేశావని ప్రకటనలు చేశారు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశామని చెప్పుకున్నారని వివరించారు. ప్రజల దీవెనతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం వాళ్లలాగా లేదు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోపే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, గ్రూప్ వన్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి నియామకం చేపట్టామని తెలిపారు.ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నేర్పిస్తాం అంటే నోరు వెళ్ళబెట్టారు.సంవత్సరాల కాలంలోనే సర్వే చేసి నిజమైన పేదలకు ఇల్లు నిర్మిస్తున్నాం. మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 22, 500 కోట్లు ఖర్చు చేస్తున్నవని తెలిపారు.రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండరాదు అనేది మా ప్రభుత్వ ఆలోచన అన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుంటే అభినందించాల్సింది పోయి సక్రమంగా జరగడం లేదంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి అన్నారు.ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రాష్ట్రాల్లోని ప్రతి కుటుంబం బాధ్యత మాదే అని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలకు జరిగే మేలును రాజకీయ పార్టీలు తమ ఉనికి కోసం అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలి ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిందేనని కానీ జరిగే పనిని జరగడం లేదు అన్నట్లు ప్రచారం చేసి గందరగోళం సృష్టించవద్దు అన్నారు. 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి లేదంటే పాదయాత్ర చేస్తామని మధుర పట్టణంలో ఓ పెద్దాయన ప్రకటించారు. ప్రకటన చేసే ముందు కనీసం తెలియాలిగా 100 పడకల ఆసుపత్రి ప్రారంభించి సంకలు గుద్దుకుంటే కాదు నిధులు కేటాయించాలి టెండర్లు విలవాలి స్టాఫ్ ను రిక్రూట్మెంట్ చేయాలి అప్పుడే రోగులకు మేలు జరుగుతుంది పనులు పూర్తి చేయకుండా ఆసుపత్రిని ప్రారంభించడం సరే ఇది కాదు అన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రతిరోజు రాష్ట్రంలో నేను ఎన్ని పనులు చేస్తానో మధుర నియోజకవర్గం లో దశాబ్ద కాలంగా నిలిచిపోయిన పనుల పూర్తికి అదే రీతిలో కష్టపడతానని అన్నారు. మధుర నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయించి సమీక్షించి ఆ తర్వాతే నిద్రపోతాను. మధుర నియోజకవర్గంలో చేపట్టిన పనులు ఎక్కడిదాకా వచ్చాయి ఎక్కడ నిలిచిపోయాయి కారణాలు ఏంటో తెలుసుకొని పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాను, వారితో ప్రతిరోజు సమీక్షిస్తుంటాను



అని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా మధురి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఉప ముఖ్యమంత్రి కాగానే మధురలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి అభివృద్ధి చేసుకుందాం ఎన్నికల అప్పుడు ఎవరి సిద్ధాంతాలు వాళ్ళు చెప్పుకొని ప్రజలను ఓట్లు అడుగుదామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరుగుతాయి ఇది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం అందుకే ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రాన్ని తీసుకురాగలిగింది అన్నారు. ఇతర పార్టీ నాయకులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి కానీ మధిర ఎమ్మెల్యే ఏది చెప్తాడో అదే చేస్తారు అని నారాయణపురం ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మధుర నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,గ్రంథాలయ ఉద్యమం వంటి వాటికోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర మధురకి ఉంది ఈ నియోజకవర్గం ఆశామాషి నియోజకవర్గం కాదు అన్నారు. అనేకమంది నవ యువకులు ప్రాణత్యాగం చేయడంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రజల డిమాండ్ ను అర్థం చేసుకొని అవసరమైన బలం లేకున్నా సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.రాష్ట్ర ప్రజల మేలు కోసం ప్రజా ప్రభుత్వం ప్రణాళిక అబద్ధంగా పనులు చేసుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు జమ చేసాం. రాష్ట్రంలో 1.95 కోట్ల కుటుంబాలు ఉంటే 96 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరగడం లేదు అన్నారు. గతంలో రేషన్ షాపుకు బియ్యం రాగానే వాటిని బహిరంగ మార్కెట్లో



అమ్ముకునే వారు అని గుర్తు చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ కోసం 13500 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నాం సన్నధాన్యం సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు.నారాయణ పురం గ్రామంలో 455 విద్యుత్ మీటర్లు ఉండగా 365 మంది 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. మీ అందరి పక్షాన ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు ప్రతి సంవత్సరం కేవలం నారాయణపురం గ్రామస్తుల పక్షాన 33.60 లక్షల రూపాయలు చెల్లిస్తున్నాం అన్నారు. గోదావరి కృష్ణ నదిపై పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నీళ్లు పారితేనే గ్రామాలు పచ్చగా ఉంటాయి రైతులు కూలీలు బాగుంటారు గ్రామం బాగుంటేనే విద్య వైద్యం అన్ని రంగాలు బాగుంటాయని అన్నారు.10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. లక్ష కోట్లతో కట్టిన కాలేశ్వరం కళ్ళముందే కూలిపోయింది అన్నారు. గత ప్రభుత్వ పెద్దలు వనరులు కొల్లగొట్టి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టిస్తే తమ ప్రభుత్వం ఆర్థిక పాలన సంక్షేమ వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రణాళిక అబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు.రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా సిద్ధం చేయాలని ఆలోచనతో ఉరుకులు పరుగులతో యావత్ క్యాబినెట్ పనిచేస్తుంది అన్నారు. మధుర నియోజకవర్గంలో ప్రతి నాయకుడు ఒక ఎమ్మెల్యేగా భావించి ఏ పనులు కావాలో తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారం లేకపోయినా అధికారులు వేధించిన ఏదో ఒక రోజు అధికారం వస్తుంది అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటామని భావించి తనతో పాటు నడిచిన అందరూ తనకు గుర్తు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ముందు తాను మొదటి నియోజకవర్గం అంతా పాదయాత్ర చేశాను ఈ నియోజకవర్గంలో ప్రతి అంగుళం తనకు తెలుసు అన్నారు. ఈ నాయకుడు ప్రజల కోసం పనిచేస్తారు, ఎవరి పనితీరు ఏంటి, ఈ గ్రామంలో గుడి బడి ఎత్తిపోతల కరెంటు ప్రతి సమస్యను తాను రాసుకొని వాటిని తూచా తప్పకుండా పరిష్కరించేందుకు ప్రతిరోజు ప్రయత్నం చేస్తుంటారని డిప్యూటీ సీఎం తెలిపారు.

## తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించిన కొడుకు...

# లక్ష్యసాధనలో విజయం

(మొదటి పేజీ తరువాయి...)

కంచిపోగు వంశీ కృష్ణ. తండ్రి రాములు ఆటో డ్రైవర్ గా, తల్లి సుశీల వ్యవసాయ కూలిగా పనిచేస్తూ తమ కొడుకుని ఉన్నత స్థానంలో చూడాలని లక్ష్యంతో కష్టాలను లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివించారు. తన తండ్రి ఆశను నిజం చేస్తూ గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో పోస్ట్ సాధించి వంశీ కృష్ణ తన తల్లిదండ్రులకు కానుక ఇచ్చాడు .బాల్యం నుండి చదువు మొత్తం ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నలుగురికి ఆదర్శంగా నిలిచి విద్యాభ్యాసం విద్య ఒకటి నుండి ఐదు వరకు ఎంపీపీ చెన్నూరు లో 5వ.తరగతి వరకు,6నుండి 10వరకు ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాల్వంచ, ఇంటర్మీడియట్ కృష్ణవేణి కాలేజ్, జి బి ఐ ఈ టి (మొయినాబాద్) కాలేజీలో బిటెక్ ,ఇగ్నూ(ఐ జి ఎన్ ఓ యూ)లో రాజకీయ శాస్త్రం లో ఎంఏ, ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్ డి కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్ సి స్టడీ సర్కిల్లో సివిల్ సర్వీస్కు కోచింగ్ తీసుకున్నారు. 2024 యూపీఎస్సీ మెయిన్స్



రాశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4 ,గ్రూప్ 3 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ సర్వీసులో 930 ర్యాంకు సాధించి ఎంపీడీవో గా సెలెక్ట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నా చదువుకు, పోటీ పరీక్షల్లో నా తల్లిదండ్రుల తో పాటు నా బ్రదర్ నాగరాజు ప్రోత్సాహం సహాయం దోహద పడిందని అన్నారు.

# శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్ లో తోట రమేష్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్బిఐ టి విద్యాసంస్థల అధినేత ఆర్.జె.సి.కృష్ణ 47వ డివిజన్ కార్పొరేటర్ మాటేటి అరుణ నాగేశ్వరరావు 48 వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు విచ్చేసి ఆ అమ్మవారి మండపంలో పూజా కార్యక్రమాలతో అమ్మవారికి నైవేద్యం అందించి తదనంతరం వేలాదిగా వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్. జె.సి. కృష్ణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి ప్రతిష్టాపన చేసి ఈ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించటం సంతోషకరమైన విషయమని. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు నిర్వహిస్తున్న మహా అన్న ప్రసాద వితరణకార్యక్రమానికి నేను ముఖ్య అతిథిగా పాల్గొనటం ఆ ఉత్సవ కమిటీ సభ్యులు, అమ్మవారి ఇచ్చిన ఓ గొప్ప అవకాశం అని ఆ అమ్మవారి దీవెనలతో మన కుటుంబాలు చల్లగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని తెలిపారు.డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మహా అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించుకోవటం ఆ అమ్మవారి దీవెనలతో పాటు ప్రత్యేక శోభను తీసుకొస్తాయని కొనియాడుతూ అమ్మవారి ఆశీస్సులతో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు ఇంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి మన కుటుంబాలు చల్లగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని వేడుకుంటూ దసర,బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి మా ప్రాంతంలో మా బాబు తోట రమేష్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులందరూ భక్తిశ్రద్ధలతో అనేకమంది దాతల సహాయ సహకారాలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ఈ తొమ్మిది రోజులు భక్తులకు అమ్మవారి దైవదర్శనాన్ని కలిగిస్తూ దిగ్విజయంగా మూడు వార్షికోత్సవాలు పూర్తిచేసుకుని నాలుగో వార్షికోత్సవంలో భాగంగా ఈసారి ప్రత్యేక శోభతో అమ్మవారి ఆగమన కార్యక్రమాన్ని వేలాది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించి మహిళా భక్తులు అత్యంత భక్తి తో ప్రతిష్టాత్మకంగా చేసే కుంకుమ పూజా కార్యక్రమాన్ని కూడా భారీ భక్తులతో ఏర్పాటు చేసి వారికి మా కుటుంబ సభ్యుల తరపున అమ్మవారి కానుకను అందించామని అదేవిధంగా ఈరోజు సుమారు 6000 మంది భక్తులకు అందే విధంగా ఆ అమ్మవారి దీవెనలతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ మీ అందరి ఆధార అభిమానాలు ఆశీస్సులు మా కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో మనమంతా చల్లగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని తెలియజేసి ఉత్సవ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ డివిజన్ ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ పలు మండపాలలోని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.47 డివిజన్ కార్పొరేటర్ మాటేటి అరుణ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గత నాలుగు సంవత్సరాల నుంచి అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తు తరాలకు ఇది నాంది కావాలని ప్రతి సంవత్సరం ఈ అమ్మవారి ఉత్సవాలను నిర్వహించే శక్తిని ఆ ఉత్సవ కమిటీ సభ్యులకు అమ్మవారు ఆశీస్సులు కలిగించాలని తెలియజేస్తూ భక్తులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ సభ్యులు తోట రమేష్, తోట లక్ష్మణ్, నర్సింగ్ శెట్టి మానస, ధరణి,సాంబశివరావు,బింగి రవి, రవీందర్, కునుపూరి మహేష్,కునుపూరి మధు,ప్రవీణ్,వినయ్, రాజేంద్రప్రసాద్, దొడ్డ పుల్లయ్య, వీరబాబు,యాదగిరి, వీడాల సందీప్, చిట్యాల శివ, కాటం సంపత్ ,మాధవరావు,కిషన్ నాయక్,డివిజన్ బిఆర్ఎస్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, లింగారెడ్డి, రమణ, ఆకుల సత్యం, నవీన్, భయ్యా నరేష్ ,టైలర్ శ్రీను రాజారెడ్డి, షమ్మీ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి బిడ్డకు గ్రూప్ 2 జాబ్

- వీఆర్వో నుంచి గ్రూప్ 2 ఆఫీసర్ వరకు



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం తురక గూడెం గ్రామానికి చెందిన కొమ్ము కల్పన ఆదివారం ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో కో–ఆపరేటివ్ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఉద్యోగ సాధించింది. ఇటీవల సిడిపిఓ గా ఉద్యోగ సాధించి ములుగు జిల్లా ఏటూరు నాగారంలో విధులు నిర్వహిస్తున్నారు. గ్రూప్ 2 ఉద్యోగా సాధించడం పట్ల ఆమె మాట్లాడు తూ ఈ ఉద్యోగం సాధించడంలో తన భర్త కొమ్ము బాబురావు పాత్ర ఏన లేనిది.. ఎప్పటికప్పుడు నన్ను ప్రోత్సహిస్తూ అవసరమైన సహాయ సహకారాల అందించాడు. కొమ్ము కల్పన పదో తరగతి వరకు వైరా సోషల్ రెసిడెన్సి గర్ల్స్ హాస్టల్లో చదివారు. ఇంటర్మీడియట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజీలో పూర్తి చేసింది. బీటెక్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది.. ఎటువంటి శిక్షణ లేకుండానే తొలి ప్రయత్నంలోనే 2014 లో వీఆర్వోగా ఉద్యోగ సంపాదించి నేలకొండపల్లి మండలంలో విధులు నిర్వహించింది. ఇటీవల సిడిపిఓగా ఉద్యోగం సాధించి ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన గ్రూప్ 2 ఫలితాల్లో కొమ్ము కల్పన కో–ఆపరేటివ్ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఉద్యోగ సాధించింది. ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చెయ్యాలనేదే నా తపన. పేదల కోసమే నిరంతరం పనిచేస్తానని. నాకు వెన్నంటే ఉన్న నా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# కారేపల్లి లో స్థానిక రిజర్వేషన్లపై ఎమ్మెల్యేకు వినతి



**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి:** స్ధానిక సంస్ధల ఎన్నికలలో ఎస్సీలకు అన్యాయం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లికి వచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. సింగరేణి మంఢలంలో అధికంగా ఎస్సీ జనాభా ఉన్న సింగరేణి పంచాయతీలో ఉన్న రెండు ఎంపీటీసీ స్ధానాలలో ఒకటి కూడా కేటాయించలేదని వినతిలో తెలిపారు. గడిచిన 10 ఏండ్లలో ఎస్సీలకు ఒక సీటు కూడా కేటాయించలేదన్నారు. ఈ సారి కూడా ప్రాతినిధ్యం దక్కక పోవటం ఎస్సీలను అవమానించటమేనన్నారు. సింగరేణి ఎంపీటీసీ స్ధానాలలో ఒక ఎంపీటీసీని ఎస్సీలకు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎస్సీలకు న్యాయం చేయటానికి కృషి చేస్తానని హీమీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ల రాములు, తలారి చంద్రప్రకాష్, ఆదెర్ల శంకర్రావు, మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు, సోమందల నాగరాజు, ఆదేర్ల రామారావు, పిట్టల నాగరాజు, సోమందుల రాములు, మేదరి వీర ప్రతాప్, తడికమల్ల నరేష్, తోగర హరీష్, నందనూరి సురేష్, కొమ్ము ఉపేందర్, వేమూరి థామస్, భయ్యా నాగేశ్వరరావు, చీకుర్తి రవీందర్, మేదరి రాజా, గంపల వేణు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో గేదె మృతి



**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి:** విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన సింగరేణి మండల పరిధిలోని విశ్వనాధపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. విశ్వనాధపల్లికి చెందిన దొంతు దాసు తన పాడి గేదె ను ఆదివారం మేతకు గ్రామ సమీపంలోని సుబాబుల్ తోటకు తీసుకెళ్లాడు. సుబాబుల్ తోటలో వ్యవసాయ బావులకు వెళ్ళు విద్యుత్ లైన్ వైరు తెగి నెలపై పడి ఉంది. మేతకు వెళ్ళిని గేదె ఆ విద్యుత్ వైరు తాకి అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన రైతు దాసు వెంటనే గ్రామస్తులకు తెల్పటంతో ఆ లైన్ విద్యుత్ ని నిలిపివేశారు. దీనికి సంబంధించి బాధిత రైతు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

# శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదానం





**పాలేరు ఆర్సీ సెప్టెంబర్28 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం గ్రామం గిరక భాయ బజార్ సెంటర్లో లో శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవ గౌడ్ కమిటి ఆధ్వర్యంలో 3వ వార్షికోత్సవ భాగంగా ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్దముఖ్య అతిథులుగాకూసుమంచి మండలం ఎంపీడీవో రామచంద్రరావు , కూసుమంచి ఎస్ఐ11 దివ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎంపీడీవో రామచంద్రరావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని అమ్మవారికికోరారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత అర్వపల్లి నాగేందర్ ప్రసాదు నాగమణి, చెన్న వెంకటరమణ, మంద నాగులు విజయమ్మ మంద రాంబాబు మంద నాగేశ్వరరావు మంద చంద్రశేఖర్ నవ్య మంద ప్రసాదు సాయి ఉదయ్ గని నరేష్ మల్లేష్ ఉపేందర్ పెద్ద వెంకన్న,చిన్న వెంకన్న తాళ్ల పెల్లి ఉపేందర్ మధు మోహన్ రావు జానకి రామ్ సుమన్ బాను అర్వపల్లి మధు బెల్లంకొండ నాగన్న, భారీ వీరభద్రం గుండా ఉపేందర్ రెడ్డి బిజెపి నాయకుడు, అర్వపల్లి ఉపేందర్ గౌడ్ బీఆర్ఎస్ నాయకుడు, పొలంపల్లి నాగేశ్వరరావు రనిల్ గౌడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం ఏదులపురం మున్సిపాలిటీ, నాలుగవ డివిజన్ జలగం నగర్ లో శ్రీ దుర్గా పరమేశ్వరి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డివిజన్లో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, నాలుగో డివిజన్ కాంగ్రెస్ నాయకులు బోయిన సంగయ్య పాల్గొన్నారు. ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ వాళ్లు ఏర్పాటుచేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర అశోక్ నాయక్ ,బోయిన సాయి, నాగేష్,, శివ, అరుణ్, అజయ్, నిన్ని, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మంత్రి పొంగులేటి పర్యటన

- **ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శంకుస్థాపన**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** నేడు రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీలో తెలంగాణ రెవి న్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా లెక్చరర్స్ కాలనీ( నడిమి తండా )లో నూతనంగా ఈ నాడు – ఈటీవీ ఆధ్వర్యంలో నిర్మించనున్న జలగం నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరు కావాల్సిందిగా, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి పత్రికా ప్రకటన చేశారు.

## ప్రజా సమస్యలను పరిశీలించిన భూక్య సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 31 డివిజన్ లో ఆదివారం ఆయన పర్యటించారు. ఏదులాపురం నుండి ముత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారి పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న భూక్య సురేష్ నాయక్ రహదారిని పరిశీలించారు. త్వరలోనే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారితోపాటు పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్, పసుపులేటి సత్యనారాయణ, వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి, వేల్పుల వీరయ్య, రాముపాల్గొన్నారు.

## జమ్మిబండపై శ్రీ చండీ మహాదేవి పూజలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆదివారం జమ్మిబండపై శ్రీదేవి అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో ప్రత్యేక కలశ పూజలందుకొని, భక్తులకు దర్శ న భాగ్యం అందించినారు.ఈ సందర్భంగా అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులందరికీ ప్రత్యేక కదంబ ప్రసాదాన్ని వితరణ చేయడమైనది.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ మరియు భక్తబృందం అధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహ రావు,కార్యదర్శి పసుమర్తి లోహిత్,ఉపాధ్యక్షులు డి.సారయ్య, నేరెళ్ల ఆచార్యులు గుప్తా, సభ్యులు బండారు నాగేశ్వరావు, నాళ్ళ సత్యంబాబు,కొత్తా రాజేశ్వరరావు,ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, యమునాని శ్రీనివాసరావు, రంగా ఆనంద్ కుమార్, కె. వెంకటేశన్, మహంకాళి అనిల్, కోడిత్యాల పుల్లారావు,ఆకిరెడ్డి మోహనరావు,సిద్దు, మహేష్,రాంబాబు తదితరులు పాల్గోన్నారు.

## మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :**మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు బండారుతోపాటు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అద్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఎర్రుపాలెం మండల సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావ యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీతదితరులు నాయకులు పాల్గొన్నారు

# మహా చండి దేవి అవతారంలో కనకదుర్గమ్మ అమ్మ వారు



**నేలకొండపల్లి సెప్టెంబర్28( ప్రజా జ్యోతి ):**నేలకొండపల్లి:శరన్నవరాత్రి మహోత్సవాలలో ఏడో రోజు కనకదుర్గమ్మ శ్రీ మహాచండీ దేవిగా దర్శనమిచ్చారు.మండల పరిధిలోని రాయిగూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఆదివారం మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రచూరి ప్రసాద్,మంజుల అద్వర్యలో మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు.ప్రసాద్ దంపతులు మాట్లాడుతూ... మహాచండీ అనుగ్రహం వల్ల విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారటం,ఏ కోరికలతో ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమే లభిస్తాయని భక్తజనుల నమ్మకం.ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా వందల సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామంలోని ప్రజలు తరలి వచ్చారు.అందరూ సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలతో సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమ కమిటీ సభ్యులు,తీగ శ్రీను, పోతన బోయిన శివ,లక్క నాగరాజు,లక్క హరీష్,తీగ విష్ణు, తీగ సాయిగోపి,తీగ నాగ బ్రహ్మం,తోట రాంబ్రహ్మం,తీగ సాయి. లక్క రాముడు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కల్లూరు సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి :**మండల పరిధిలోని చిన్న కోరుకొండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2008–2009 విద్యా సంవత్సరంలో 8 నుంచి 10వ తరగతి వరకు చదివిన నాటి విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఆనాటి గురువులు హేమ సుందరి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, జడిదా, పద్మ, సీత,లకు జ్ఞాపకాలను అందించి వారిని శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి అన్ని రంగాల్లో పాటుపడుతున్న రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ గుజ్జు చిన్న పుల్ల దాస్ విశ్రాంతి ఏఎస్ఐ కుమ్మరి రామారావులను వారి సేవలు గుర్తించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులలో ఆర్గనైజర్స్ గా జి కిషోర్, వీ. నరసింహారావు, సిహెచ్ గాంధీ, శేషగిరిరావు, అశోక్ అనూష, అపర్ణ, రాజేశ్వరి, సత్య, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి మండపంలో అన్నప్రసాద వితరణ బాణాల

- **అన్నప్రసాద వితరణ గావించే భాగ్యం అమ్మవారు మనకు ప్రసాదించే ఒక వరమని దానిని ప్రతి ఒక్కరు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం నగరం మూడవ పట్టణ ప్రాంతం లోనీ రజక వీధి నందు శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ దేవీ నవరాత్రి ఉత్సవ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బాణాల అనిత లక్ష్మణ్ దంపతులు పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండపాల వద్ద జరిగే పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు,అన్నదానం కార్యక్రమాలునవరాత్రులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయన్నారు. ఎంతో నియమ నిష్ఠలతో నవరాత్రి ఉత్సవాలు జరపడం సంతోషకరమని, ఆదివారం కమిటీ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడాన్ని హర్షించారు.మహాశక్తి స్వరూపిణి అయి న అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చే అశేష భక్తజనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు బాగా చేశారని చేశారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాళం సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొగరు భాస్కర్, మరాఠీ బీరేశ్,మలగ శ్రీకాంత్, అరూరి నరేష్ కమిటీ సభ్యులు గోనెల రవిశంకర్ తుపాకుల మధు గోనెల శివప్రసాద్ పగిళ్ల బుచ్చిబాబు అక్కినేపల్లి నరేష్ రేపాకుల అశోక్ అక్కినేపల్లి పవన్ గోనెల లక్ష్మణ్ వికాస్ సునీత శైలజ విజయ పగిళ్ల రాము నరసింహారావు గోనెల భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం ప్రారంభించిన మాజీ ఎంపీపీ



**తిరులాయపాలెం, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవములలో భాగంగా శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ ప్రారంభించారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నమ్మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మద్దినేని లింగయ్య, సత్యనారాయణ, ఏ కృష్ణ, వార నాగరాజు, మోహన్, వీరన్న, రాము, శ్రీను, సాయి కుమార్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా చండి దేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మ వారు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి :** శరన్నవరాత్రి మహోత్సవాలలో ఏడో రోజు కనకదుర్గమ్మ శ్రీ మహాచండీ దేవిగా దర్శనమిచ్చారు. ఎర్రుపాలెం మండలం పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఆదివారం మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. జటాయువు యూత్ అద్వర్యలో మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. మహాచండీ అనుగ్రహం వల్ల విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారటం, ఏ కోరికలతో ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమే లభిస్తాయని భక్తజనుల నమ్మకం.ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా వందల సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామంలోని ప్రజలు తరలి వచ్చారు.అందరూ సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలతో సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అర్చకులు సాయి తీర్థప్రసాదాలు అందజేశారు.స్థానిక మండల ఎస్సై రమేష్ చేతుల మీదుగా అన్నప్రసాద్ వితరణ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జటాయువు యూత్ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు

(మొదటి పేజీ తరువాయి...)

సతీమణి ఇందు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ,నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంత రావు,మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,పల్లెబోయిన భారతి చంద్రం,మిక్కిలినేని మంజులనరేంద్ర, రాపర్తి శరత్,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,చామకూరీ వెంకట నారాయణ, మదూరి ప్రసాద్, రావూరి కరుణ సైధు బాబు,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్య నారాయణ,పాకాలపాటి విజయనిర్మలశేషగిరి,సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు నాయకులు మాట్లాడుతూ బతుకమ్మ' పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ, సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ ముందు నవ





రాత్రులు ప్రత్యేకమైనవి ఈ బతుకమ్మ సంబరాలు నిర్వహించడం రాష్ట్రాన్ని అధికంగా ఉంచాలని రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోవాలని అనేక రకాలుగా రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్టసుఖాలు,ప్రేమ, స్నేహం, బంధుత్వం,ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు,పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉ న్నాయి. న వాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి.అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే. బతుకమ్మ పండగ విశిష్టతను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల వారు వివరించినారు.కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,బలుసు లక్ష్మీ,ఊరుకొండ చంద్రిక, దేవత్ దివ్య,మందపల్లి నాగమణి,చల్లా ప్రతిభారెడ్డి,సుకన్య, సమీరా,భవానీ, ఏలూరి రవికుమార్ తదిత నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీవో ఉద్యోగం సాధించిన వీరమోహన్ రెడ్డి కుమారుడు రామకోటారెడ్డి



**తల్లాడ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం రామకోటారెడ్డి (మండల పంచాయతీ ఆఫీసర్) ఎంపీవో ఉద్యోగం సాధించాడు. బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి కుమారుడు రామకోటారెడ్డి చదువులో చిన్ననాటి నుంచి కఠోర శ్రమతో చదివి ఉద్యోగాన్ని సాధించాడు. ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు అంబేద్కర్ నగర్ డాన్ బోస్కో స్కూల్, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖమ్మం న్యూఇరా, ఇంటర్మీడియట్ హైదరాబాదులోని చుక్కరామయ్య, బిట్ పిలాని (ఇంజనీరింగ్) రాజస్థాన్ లో పూర్తి చేశారు. అక్కడ ప్రత్యేకంగా కోచింగ్ తీసుకొని ఉద్యోగాన్ని సాధించాడు. రామకోటరెడ్డి గ్రూప్ 2 ఉద్యోగం సాధించడం పట్ల తల్లాడ మండలంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త పల్లి కృసిల్ కుమార్ ను సన్మానించిన మందాడి ఇజ్రాయిల్

**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన కొత్తపెల్లి శివకుమార్, రేణుక దంపతుల కుమారుడు కొత్తపెల్లి కృసిల్ కుమారును తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్ దంపతులు ఘనంగా శాలువా కప్పి సత్కరించినారు. నూతనంగా టి జి పి ఏ ఎస్ పి ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో జనరల్ ర్యాంకింగ్లో 63వ ర్యాంకు రిజర్వేషన్ కేటగిరీలో రాష్ట్ర మూడవ ర్యాంకు సాధించినాడు. శనివారం సాయంత్రం ఏడు గంటలకు హైదరాబాదులో శిల్పకళా వేదికలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా మూలుగు జిల్లా డిప్యూటీ కలెక్టర్గా నియామక పత్రం అందజేశారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్లో జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వవలసి ఉండగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిమిత్తం ఖమ్మం వెళుతున్న క్రమంలో తిరుమలాయపాలెంలోని మందాడి ఇజ్రాయిల్ కుటుంబంతో ఉన్న అనుబంధంతో ఇజ్రాయిల్ కుటుంబానికి మొదటిసారిగా వచ్చినారు.ఈసందర్భంలో కృషి కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించినారు. తల్లి దండ్రుల చిన్ననాటి స్నేహంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మొట్టమొదటిసారిగా. ఉద్యోగ



పొందిన తర్వాత మొదటిసారిగా డిప్యూటీ కలెక్టర్ హోదాలో మా ఇంటికి వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని మందాడి ఇజ్రాయిల్ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు కొత్త పెల్లి కుషీల్ కుమార్ గతంలో కూడా ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ సెంట్రల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెడ్ గా డీఎస్పీ, మిలటరీ ఆఫీసర్లుగా పలు ఉద్యోగాలు పొందినాడు. సివిల్స్ గా పేద ప్రజలకు సేవ చేయడమే తన ఆశయమని సివిల్స్ లో ఉద్యోగం సాధించానని తెలిపినాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్రాయిల్ అరుణ దంపతులు, ప టి యూ డబ్ల్యూ జే, ఐజేయు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు (మనం రిపోర్టర్), ఇది మల్ల శ్రీనివాసరావు బి ఆర్ కే న్యూస్ ఛానల్, మాజీ ఎంపిటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, బీఎస్పీ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ కొమ్ము పూలే , పల్లెల రాజేందర్ ప్రసాద్, పల్లెల శరత్ కుమార్, పాల్గొన్నారు.

# కొత్త జంటకు ఎంపీ వద్దిరాజు దంపతుల ఆశీర్వాదం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ కుమారి దంపతుల ప్రథమ పుత్రుడు ఆకుతోట అన్వేశ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం సాయంత్రం జరిగింది. మేడ్చల్ జిల్లా వాసి ఎద్దుల సునీల్‌రెడ్డి, భారతిరెడ్డి దంపతుల ప్రథమ పుత్రిక విదితారెడ్డితో మియాపూర్‌లోని సునీల్‌రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ నిశ్చితార్థానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు హాజరై ఆశీర్వదించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాదుల సారంగపాణితో పాటు ఇరు కుటుంబాల సన్నిహితులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

# పూర్తయిన ఇందిరమ్మ నమూనా ఇల్లు

- పైలెట్ ప్రాజెక్ట్ గా చిన్న మల్లెల పంచాయతీ



**వేంసూరు సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** మండలంలో తహసీల్దార్ కార్యాలయం వెనక ఇందిరమ్మ నమూనా ఇల్లు పూర్తి అయింది.త్యరలో ప్రారంభం చేయాలనీ ప్రభుత్వం భావిస్తుంది.మండలం లో పైలెట్ ప్రాజెక్టు గా చిన్న మల్లెల పంచాయతీలో సుమారు 79 గృహాలు ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసింది అందులో కొన్ని చాలా వరకు పూర్తి అవుతున్నాయి త్వరలోనే సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి ప్రారంభం చేయాలనీ అధికారులు భావిస్తున్నారు.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సూరం శెట్టి కిషోర్



**మధిర ప్రజా జ్యోతి :** మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో దసరా సందర్భంగా జరుగుతున్న నవరాత్రుల కార్యక్రమంలో మధిర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొని కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, బీసీ సెల్ మండలాధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు, కొత్తపల్లి నరసింహారావు, పోచేపల్లి వెంకటరావు, పోచేపల్లి గోపి, కత్తి పుల్లారావు, కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.